## పొట్టి డాక్టర్

గుజరాత్‌లోని గోరఖి అనే గ్రామానికి చెందిన గణేశ్ ప్రపంచంలోనే అత్యంత పొట్టి డాక్టర్‌గా రికార్డు సృష్టించాడు. గణేశ్ ఎత్తు 3 అడుగులు, బరువు 18 కిలోలు మాత్రమే ఉన్నాడు. 2018 నీట్‌లో 233 మార్కులు సాధించాడు. కానీ ఎత్తు, బరువు కారణంగా మెడికల్ కాలేజీలో ప్రవేశానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ఎంసీఐ) నిరాకరించింది. దీంతో అతడు గుజరాత్ హైకోర్టులో కేసు వేసినా న్యాయం దక్కకపోవడంతో సుప్రీంకోర్టులో కేసు వేశాడు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం గణేశ్‌కు అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2019లో ఎంబీబీఎస్ అడ్మిషన్ తీసుకున్న అతడు ఇటీవల కోర్సును పూర్తి చేసి భావ్‌నగర్‌లోని ఓ దవాఖానాలో ఇంటర్న్‌షిప్ డాక్టర్‌గా సేవలందిస్తున్నాడు.

# 9 దేశాలను దాటుతూ 18 రోజులు ప్రయాణించే రైల్వే మార్గం?




1) ప్రపంచ రవాణా (World Transport)

అంతర్జాతీయ ప్రాధాన్యం కలిగిన రహదారులు

ట్రాన్స్ కెనడా హైవే (టీసీహెచ్)

ఎ. కెనడా తూర్పు తీరాన్ని, పశ్చిమ తీరాన్ని అంటే అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్ర తీరాలను కలుపుతున్న రహదారి.

బి. విక్టోరియా పట్టణం (పశ్చిమ తీరం)ను, సెయింట్ జాన్ (న్యూఫౌండ్‌లాండ్/ తూర్పు తీరాన్ని) కలిపే 7,821 కి.మీ. పొడవైన రహదారి. ఇది 1962లో ప్రారంభమైంది.

సి. గ్రేట్ సరస్సుల ఉత్తరం అంచు భాగాన ఈ రహదారి ఉంది. క్యూబెక్, మాంట్రియల్, ఒట్టావా, థండర్ బే, విన్నీపెగ్, వాంకోవర్ పట్టణాల మీదుగా వెళ్తుంది.

2) అలస్కా హైవే
- కెనడా వాయవ్య భాగంలోని డెల్టా జంక్షన్‌ను దక్షిణాన గల డాసన్ క్రిక్ (బ్రిటిష్ కొలంబియా)ను కలుపుతుంది.
- 2232 కి.మీ. పొడవైన ఈ రహదారిని రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నిర్మించారు.
- వైట్‌హార్స్, వాట్సన్ సరస్సు, పోర్ట్ నెల్సన్, ఫోర్ట్ సెయింట్ జాన్ పట్టణాల మీదుగా ఈ రహదారిని నిర్మించారు.

3) పాన్-అమెరికన్ హైవే
- ఈ రహదారి ప్రపంచంలోనే అత్యంత పొడవైన రహదారి. ఉత్తర అమెరికా ఉత్తరాన ఆర్కిటిక్ సముద్రం అంచు వద్ద గల 'ప్రుధోయి అఖాతం' నుంచి దక్షిణ అమెరికా అగ్రాన గల ఉషుయ వరకు 30,000 కి.మీ. పొడవు గల రహదారి.
- కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మెక్సికో, పనామా జలసంధి, కొలంబియా, పెరూ, చిలీ, అర్జెంటీనా దేశాల గుండా వెళ్లే రహదారి అలస్కా రహదారిని కూడా కలుపుతుంది.
- కెనడాలోని ఎడ్‌మాంటెన్ వద్ద రెండు భాగాలుగా విడిపోయిన ఎడమ వైపు రహదారి మిన్నిపోలిస్, డల్లా నగరాల మీదుగా మధ్య మైదానాల గుండా వెళ్లే ప్రధాన కుడివైపు రహదారిని శాన్ ఆంటోనియా వద్ద తిరిగి కలుస్తుంది. ప్రధాన కుడివైపు రహదారి కాల్‌గరి, డెన్వర్, శాన్ ఆంటోనియో, మెక్సికో సిటీ, పనామా, క్విటో, అంటో ఫాగస్ట, కిల్వాన్ మీదుగా దక్షిణ అమెరికా అగ్రాన్ని చేరుకుంటుంది.

4) ట్రాన్స్ సైబీరియన్ హైవే
- రష్యా పశ్చిమ తీరాన బాల్టిక్ సముద్ర అంచున గల సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను తూర్పున జపాన్ సముద్ర తీరంలోని వ్లాదివోస్టోక్ పట్టణాన్ని కలుపుతుంది. దీని మొత్తం పొడవు 11,000 కి.మీ.

5) స్టువర్ట్ హైవే
- ఆస్ట్రేలియా ఉత్తర భాగాన గల డార్విన్ నుంచి దక్షిణాన గల పోర్ట్ ఆగస్టా వరకు ఆస్ట్రేలియన్ రెండు సమభాగాలుగా విభజిస్తూ నిర్మించిన రహదారి.
- డార్విన్ పట్టణం జోసెఫ్ బోనపార్టీ సింధుశాఖ తీరంలో ఉండగా పోర్ట్ ఆగస్టా పట్టణం స్పెన్సర్ సింధుశాఖ వద్ద ఉంది.
- దీని మొత్తం పొడవు 2,834 కి.మీ. దీన్ని క్యాథరిన్, టెనంట్ క్రీక్, అలైస్ స్ప్రింగ్స్, కూలర్‌పెడీ, పూమెర పట్టణాల మీదుగా నిర్మించారు.

6) ఆస్ట్రేలియా హైవే
- దీన్ని ఆస్ట్రేలియా ఖండం రింగ్ రోడ్డు అంటారు. సముద్ర తీరం వెంట 4,500 కి.మీ. పొడవైన రహదారి.
- దీన్ని డార్విన్, కైర్న్స్, బ్రిస్బేన్, సిడ్నీ, మెల్‌బోర్న్, ఆడిలైడ్, ఎస్పరెన్స్, పెర్త్, పోర్ట్ హెడ్‌లాండ్ నగరాలను కలుపుతుంది.

8) వన్ బెల్ట్ వన్ రోడ్ (OBOR)
- చైనా ప్రతిపాదిత బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (ఆర్‌బీఐ) పథకం.
- చైనా, మంగోలియా, రష్యా, యురేషియా, మధ్య ఆసియా, పాకిస్థాన్, ఇండో-చైనా గుండా రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించే బృహత్తర ప్రణాళిక.
- 21వ శతాబ్దపు సముద్ర సిల్క్ మార్గాన్ని (Maritime Silk Route) సృష్టించడం. ఈ పథకంలో 6 ఎకనామిక్ కారిడార్లు ఉన్నాయి.

1) న్యూయురేషియా లాండ్ బ్రిడ్జ (ఉత్తర ఆసియా)
2) చైనా, మంగోలియా, రష్యా ఎకనామిక్ కారిడార్
3) చైనా, మధ్య ఆసియా, పశ్చిమాసియా ఎకనామిక్ కారిడార్
4) చైనా, ఇండో-చైనా ద్వీపకల్ప ఎకనామిక్ కారిడార్
5) చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్
6) చైనా, బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్ ఎకనామిక్ కారిడార్

## ముఖ్యమైన ఖండాంతర రైలు మార్గాలు (Inter Continental Railways)

1) ట్రాన్స్-సైబీరియన్ రైలు మార్గం
- ఇది 1891లో ప్రారంభమై, 1904లో పూర్తయిన ప్రపంచంలోని అతి పొడవైన రైలు మార్గం (9,289 కి.మీ.).
- పశ్చిమాన గల సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను, తూర్పున గల వ్లాదివోస్టోక్‌ను కలుపుతుంది. మాస్కోనోవో చెర్కాన్స్, కబర్‌వోన్ నగరాలను కలుపుతూ వెళ్తుంది.

2) కెనడియన్ పసిఫిక్ రైల్వే
- పశ్చిమ తీరాన గల వాంకోవర్‌ను తూర్పున గల సెయింట్ జాన్‌ను కలిపే రైలు మార్గం (5,600 కి.మీ.).
- ఇది యాంట్రియల్, ఒట్టావా, విన్నిపెగ్, కాల్‌గరి పట్టణాలను కలుపుతుంది.

3) ట్రాన్స్ ఆస్ట్రేలియన్ రైల్వే
- ఆస్ట్రేలియా పశ్చిమ తీరాన గల పెర్త్ నుంచి తూర్పు తీరాన గల సిడ్నీ వరకు గల రైలు మార్గం.
- సిడ్నీ నుంచి దక్షిణంగా మెల్‌బోర్న్ వరకు పొడిగించారు.
- మధ్య భాగంలో పోర్ట్ ఆగస్టా నుంచి ఆడిలైడ్ వరకు కొనసాగింపు మార్గం కలదు.
- కూల్‌గార్డి, కాల్‌గూర్లి (బంగారం గనుల ప్రాంతం), పోర్ట్ ఆగస్టా, బ్రోకెన్ హిల్, లిథ్‌గో, సిడ్నీ, అల్బని, మెల్‌బోర్న్‌ల మీదుగా నిర్మించారు.

4) నార్తర్న్ ట్రాన్స్ కాంటినెంటల్ రైల్వే
- పశ్చిమాన గల సియాటెల్‌ను తూర్పున గల న్యూయార్క్‌ను కలుపుతుంది.

5) ట్రాన్స్ ఆండియన్ రైల్వే
- దక్షిణ అమెరికాలోని వాల్‌పరైసో (చిలీ), బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా)లను కలిపే రైల్వే మార్గం.

6) సదరన్ ట్రాన్స్ కాంటినెంటల్ రైల్వే
- లాస్ ఏంజెల్స్‌ను న్యూయార్క్, న్యూ ఆర్లీన్స్‌లను కలిపే రైలు మార్గం.

7) యివు-లండన్ రైల్వే లైన్
- చైనాలోని యివు పట్టణం (తూర్పు తీరం) నుంచి లండన్‌ను కలిపే 12,000 కి.మీ. పొడవైన రైలు మార్గం.
- 9 దేశాలను దాటుకుంటూ 18 రోజులు ప్రయాణ సమయం పట్టే రైల్వే మార్గం.

8) యివు-మాడ్రిడ్ రైల్వే లైన్
- యివు పట్టణం నుంచి మాడ్రిడ్ పట్టణ (స్పెయిన్ రాజధాని) వరకు గల ప్రపంచంలోని అతి పొడవైన రైలు మార్గం (13,000 కి.మీ.).

9) ఓరియంట్ రైల్వే లైన్
- పారిస్ నుంచి ఇస్తాంబుల్‌ను కలిపే రైల్వే మార్గం. ఇస్తాంబుల్ వరకు గల మార్గాన్ని బ్యాంకాక్ వరకు విస్తరించాలని ప్రణాళిక ఉంది. ఇరాన్, పాకిస్థాన్, భారతదేశం, బంగ్లాదేశ్, మయన్మార్ మీదుగా ఈ రహదారి ఉంది. దీన్నే ట్రాన్స్ ఆసియాటిక్ రైలు మార్గం అని పిలుస్తారు.

## సముద్ర రవాణా- ప్రపంచ ప్రధాన సముద్ర మార్గాలు

1) ఉత్తర అట్లాంటిక్ మార్గం (North Atlantic Route)
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో అమెరికా తూర్పు తీరం, ఐరోపా పశ్చిమ తీరాలను కలుపుతుంది.
- ఉత్తర అమెరికా ఈశాన్య ప్రాంతం, ఐరోపా వాయవ్య భాగం పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలు
- ప్రపంచంలోనే అత్యధిక విదేశీ వ్యాపార మార్గం ఇది. అందువల్ల దీన్ని 'బిగ్ ట్రంక్ రూట్'గా పిలుస్తారు.
- అమెరికా తూర్పు తీరంలోని ఓడరేవులు- న్యూయార్క్, బోస్టన్, ఫిలడెల్ఫియా, బాల్టిమోర్, క్యూబెక్, మాంట్రియల్, టొరంటో ఓడరేవులు సెయింట్ లారెన్స్ నది (గ్రేట్ లెక్స్ వల్ల)పై ఉన్నాయి.
- ఐరోపా పశ్చిమ తీరంలోని ఓడరేవులు- లండన్, సౌతాంప్టన్, గ్లాస్గో, లివర్‌పూల్ (యూకే), ఓస్లో (నార్వే), కొపెన్‌హెగెన్ (డెన్మార్క్), అమ్‌స్టర్‌డ్యామ్ (నెదర్లాండ్స్), లిస్బన్ (పోర్చుగల్), స్టాక్‌హోమ్ (స్వీడన్).

2) సూయజ్ కాలువ మార్గం (The Suez Canal Route)
- ప్రపంచంలోనే రెండో అత్యంత రద్దీ గల మార్గం. అట్లాంటిక్ పశ్చిమ తీర ప్రాంతం, మధ్యధరా సముద్ర ప్రాంతాలను పశ్చిమ ఆఫ్రికా, దక్షిణాసియాలతో కలుపుతుంది.
- ఈ కాలువ రవాణా మార్గం వల్ల ఐరోపాకు, దక్షిణాసియాకు మధ్య 9,000 కి.మీ. దూరం తగ్గుతుంది.
- దక్షిణాసియా ప్రాంత ముడి సరుకులు, వ్యవసాయ ఉత్పత్తులు, మధ్య పశ్చిమాసియా చమురు ఉత్పత్తులు ఐరోపాకు, ఐరోపా నుంచి తయారీ వస్తువులు అక్కడికి తరలించే ముఖ్యమైన మార్గం.
- ఈ మార్గాన్ని బ్రిటన్ జీవన రేఖ అంటారు.
- మధ్యధరా సముద్ర తీర ఓడరేవులు- మార్సెల్లి (ఫ్రాన్స్), జిబ్రాల్టర్ (స్పెయిన్), వెనిస్ (ఇటలీ), ఏథెన్స్ (గ్రీస్)
- ఆసియా ఖండ ఓడరేవులు- ఏడెన్ (యెమెన్), కరాచీ, బొంబాయి, సింగపూర్, మనీలా.

3) కేప్ మార్గం (The Cape Route)
- పశ్చిమ ఐరోపా, పశ్చిమ ఆఫ్రికాను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో కలిపే మార్గం.
- సూయజ్ కాలువ ప్రారంభం కావడానికి ముందు (1869) ఇది అత్యంత ముఖ్యమైన మార్గంగా ఉండేది.
- ఆఫ్రికాలోని ఓడరేవులు- కేప్ టౌన్, పోర్ట్ ఎలిజబెత్ (దక్షిణాఫ్రికా)
- ఆస్ట్రేలియాలోని ఓడరేవు- పెర్త్, ఆడిలైడ్, మెల్‌బోర్న్, సిడ్నీ

4) పనామా కాలువ మార్గం (Panama Canal Route)
- ఇది అమెరికా పశ్చిమ తీరం (పసిఫిక్), తూర్పు తీరం (అట్లాంటిక్)ను కలుపుతుంది.
- పనామా కాలువ నిర్మాణం వల్ల ఉత్తర అమెరికా రెండు తీరాల మధ్య 15,000 కి.మీ. దూరం తగ్గింది.
- పశ్చిమ ఐరోపా నుంచి నేరుగా అమెరికా పశ్చిమ తీరాన్ని చేరవచ్చు.
- పనామా కాలువ 1914లో ప్రారంభమైంది. ఈ కాలువపై పనామా, కోలాన్ ఓడరేవులు ముఖ్యమైనవి.

5) దక్షిణ అట్లాంటిక్ మార్గం
- పశ్చిమ ఐరోపా దేశాలను దక్షిణ అమెరికా తూర్పు తీరంతోను, ఆఫ్రికా పశ్చిమ తీర ప్రాంతంతోను అనుసంధానం చేసే మార్గం.
- రియోడీజనీరో (బ్రెజిల్)లోని ముఖ్యమైన ఓడరేవు.

6) ఉత్తర పసిఫిక్ మార్గం
- అమెరికా పశ్చిమ తీర ఓడరేవులను, ఆసియా తూర్పు తీర ఓడరేవులతో కలిపే మార్గం.
- వాంకోవర్, సియాటెల్, పోర్ట్‌లాండ్ అమెరికా పశ్చిమ తీర ఓడరేవులు.
- యొకహామా, కోబె, షాంఘై, హాంకాంగ్, మనీల, జపాన్, ఆసియా తూర్పున గల ఓడరేవులు.
- చైనా, జపాన్, కొరియా ఉత్పత్తులు అమెరికా చేరడానికి అతి ముఖ్యమైన మార్గం.

7) దక్షిణ పసిఫిక్ మార్గం
- దక్షిణ అమెరికాను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో కలిపే నౌకా మార్గం.
- దక్షిణ అమెరికా పశ్చిమ తీరంలోని ప్రధాన ఓడరేవు 'శాంటియాగో'.

### ప్రధాన ఓడరేవులు

- సిడ్నీ (ఆస్ట్రేలియా), ఆక్లాండ్ (న్యూజిలాండ్) ఆస్ట్రేలియా తూర్పు తీరంలో ముఖ్య ఓడరేవులు.

1) బోస్టన్ ఓడరేవు- యూఎస్‌ఏ తీరంలో అట్లాంటిక్‌లోని మెయిన్ సింధుశాఖలో ఉంది. ఉన్ని తోలు వస్తువుల ఎగుమతి.

2) డెట్రాయిట్ ఓడరేవు- యూఎస్‌ఏలో ఈరి సరస్సు తీరంలో ఉంది. ఇది కార్లు, వాహనాల ఎగుమతికి ప్రథమ స్థానం గల ఓడరేవు.

3) మాంట్రియల్ ఓడరేవు: కెనడాలో సెయింట్ లారెన్స్ నది తీరంలో ఉంది. ఇక్కడి నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, తోలు సంబంధిత వస్తువులు, రవాణా చేస్తారు.

4) హవానా ఓడరేవు- ఇది క్యూబా తీరంలో ఉంది. ఇక్కడి నుంచి పంచదార, పొగాకు ఎగుమతి అవుతుంటాయి.



జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్, 9966330068